## కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలు ఆపాలి

## ఇరుగు పిచ్చయ్య



**మఠంపల్లి, డైనమిక్ న్యూస్** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆరోపించారు. శనివారం మఠంపల్లిలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, సిట్ దర్యాప్తు పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు. ప్రజా హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం, బీఆర్ఎస్ నేతలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మఠంపల్లిలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మాసాయిపేటలో సీఎం కప్

## మండల్ స్థాయి క్రీడల బహుమతుల ప్రదానం




**డైనమిక్ న్యూస్, మాసాయిపేట** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ మండల్ లెవల్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వాలీబాల్‌లో రామంతపురం తండా మొదటి స్థానం, మాసాయిపేట రెండో స్థానం సాధించాయి. కబడ్డీలో కొప్పులపల్లి మొదటి స్థానం, రామంతపూర్ గ్రామం రెండో స్థానం పొందాయి. ఖోఖోలో రామంతపురం తండా తొలి స్థానం, మాసాయిపేట రెండో స్థానం దక్కించుకున్నాయి. ఎంపీడీవో విగ్నేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను జడ్పీ హైస్కూల్ పీఈటీ శ్యాంప్రసాద్ శర్మ నిర్వహించారు. విజేతలకు ఎంపీడీవో విగ్నేశ్వర్, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పసుల వెంకటేష్ తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 12వ వార్డు త్రాగునీరు సమస్య పరిష్కారం

### దిశగా పనులు ప్రారంభం మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి



**డైనమిక్ న్యూస్ మాసాయిపేట్** మాసాయిపేట మండల కేంద్రంలో 12వ వార్డులో నల్లలు రాకపోవడంతో మాసాయిపేట సర్పంచ్ పరిష్కారం దిశగా ఈరోజు వార్డులో తిరగడం జరిగింది మిషన్ భగీరథ పైపులు అణిగిపోవడంతో నీటి సమస్య ఏర్పడింది వార్డు సభ్యులు ఫిర్యాదు మేరకు ఈరోజు సర్పంచ్ పరిశీలన చేసి పనులు పూర్తి చేయాలని నీటి ట్యాంకులు ఏర్పాటు నూతన పైప్ లైన్ కలెక్షన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈ పనులు రేపటి నుండి ప్రారంభం చేయాలని తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ పసుల వెంకటేష్ వార్డు సభ్యులు పెరుమాండ్ల రమేష్ మరియు ప్రశాంత్ వార్డు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్-లెఫ్ట్ పార్టీల పొత్తు ఖరారు...

**హుజూర్ నగర్ ఇంచార్జ్, డైనమిక్ న్యూస్** మున్సిపల్ ఎన్నికల వేళ హుజూర్ నగర్ లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో సీపీఐ, సీపీఎంలు పొత్తు ఖరారు చేసుకున్నాయి. మొత్తం 28 వార్డులకు గాను కాంగ్రెస్ 25 స్థానాల్లో పోటీ చేయనుంది. సీపీఎంకు 6వ వార్డు, సీపీఐకి 10, 17 వార్డులను కేటాయించారు. ప్రధాన పార్టీలు కలిసి బరిలోకి దిగుతుండటంతో హుజూర్ నగర్ మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది.

## మేళ్లచేరువులో అరుదైన స్వయంభూ

## శంభులింగేశ్వర స్వామి ఆలయ మహిమ




**హుజూర్‌నగర్ ఇంచార్జ్, డైనమిక్ న్యూస్** మేళ్లచేరువు గ్రామంలో వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది. క్రీ.శ.1126లో నిర్మితమైన ఈ ఆలయం ఒకప్పుడు దట్టమైన అడవిలో వెలసిన స్వయంభూ లింగంగా స్థానికులు పేర్కొంటున్నారు. ఆవుల మందలో రుబ్బు రోలు ఆకారంలో ఉన్న లింగానికి ఒక ఆవు ప్రతిరోజూ పాలాభిషేకం చేయడం ద్వారా స్వామి మహిమ వెలుగులోకి వచ్చినట్లు భక్తుల విశ్వాసం.గ్రామ పెద్దలకు కలలో దర్శనమిచ్చిన స్వామి ఆజ్ఞ మేరకు మొదట చిన్న ఆలయం నిర్మించగా, తరువాత కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఆలయాన్ని అభివృద్ధి చేసినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒక అంగుళం చొప్పున లింగాకారం పెరుగుతుందని, శిరస్సుపై గంగతో, వెనుక జడతో ఉన్నందువల్ల అర్ధనారీశ్వర స్వరూపంగా పూజలందుకుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు.మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రంగుల రాట్నాలు, కబడ్డీ పోటీలు, లైటింగ్ ప్రభలు, ఎద్దుల బండలాగుడు పందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## గద్దర్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ గుంటి పిచ్చయ్య



**మఠంపల్లి, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ నటుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య గద్దర్ పుట్టినరోజు సందర్భంగా గద్దర్ పురస్కారాన్ని శనివారం హైదరాబాద్ లో గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఎందుకున్నారు.ఈ కార్యక్రమం లో ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఓ యు రితేష్ బాబు ,పుడమి సాహితి వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సి హెచ్ బాల్ రెడ్డి, పాన్ ఇండియన్ సోషల్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజ , గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ గుంటి పిచ్చయ్య గద్దర్ స్ఫూర్తి పురస్కారం అందు కోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ ఇరిగెల



**మఠంపల్లి, డైనమిక్ న్యూస్** మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం సర్పంచ్ ఇరిగెల నరేందర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. తన గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మితిరుపతమ్మ దేవాలయం సమీపంలో ఉన్న షైక్ ఖాసీం సాహెబ్ పూరి గుడిసెలోని గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటనలో నిరాశ్రయులైన వారి కుటుంబానికి పదివేలరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఆరునెలల పాటు మరొక గృహంలో ఉంటే అట్టి అద్దెను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, బాధితకుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటరు సవరణలు వేగవంతం చేయాలి :

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**డైనమిక్ న్యూస్, సూర్యాపేట బ్యూరో** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఫారం 6ఏ, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లాస్థాయి సమీక్ష చేశారు. బిఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిశీలన



**డైనమిక్ న్యూస్, నల్గొండ బ్యూరో** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాల ఎంపికలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు.ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని సెట్విన్ స్కిల్ సెంటర్, తేలకంటి గూడెం వద్ద రామనంద తీర్థ కళాశాల, గురుకుల బాలికల విద్యాలయాలను సందర్శించి హాళ్ల సౌకర్యాలు, భద్రత, ప్రవేశనిష్క్రమణ మార్గాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన కేంద్రాన్ని నిర్ణయిస్తామని అధికారులు తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, చిట్యాల, చండూర్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం సాధిస్తే

## నేరేడు చర్లలో క్రీడలకు పెద్దపీట

### 15 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే ప్లే గ్రౌండ్, స్పోర్ట్స్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**డైనమిక్ న్యూస్, నేరేడు చర్ల,** మున్సిపల్ ఎన్నికలను అభివృద్ధి దిశగా మలిచే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లయిస్ శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నేరేడు చర్ల మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేరేడు చర్ల మున్సిపల్ లోని 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే పట్టణంలో ఆధునిక ప్లే గ్రౌండ్, క్రీడా మైదానాలు, స్పోర్ట్స్ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని చెప్పారు. మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు.కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కృషి వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి వార్డులో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకట్ రెడ్డి, సందీప్ రెడ్డి ఆధ్వర్యం వహించగా, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ ఇరిగెల



**మఠంపల్లి, డైనమిక్ న్యూస్** మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం సర్పంచ్ ఇరిగెల నరేందర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. తన గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మితిరుపతమ్మ దేవాలయం సమీపంలో ఉన్న షైక్ ఖాసీం సాహెబ్ పూరి గుడిసెలోని గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటనలో నిరాశ్రయులైన వారి కుటుంబానికి పదివేలరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఆరునెలల పాటు మరొక గృహంలో ఉంటే అట్టి అద్దెను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, బాధితకుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు



**పాలకవీడు జనవరి 31 డైనమిక్ న్యూస్:** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపహాడ్ గ్రామంలో శనివారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళలకు వారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జానపహాడ్ గ్రామ సర్పంచ్ కవిత కిరణ్ ఉపసర్పంచ్ సైధాబి సైదులు వార్డు మెంబర్లు, మార్కెట్ డైరెక్టర్ బాలసైద, మహిళా కాంగ్రెస్ జ్యోతి, ఉమా, శ్రీకాంత్ శేషు, నాగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరో గ్రంథాలయ ఉద్యమం

## బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**డైనమిక్ న్యూస్,సూర్యాపేట** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయడంతో పాటు పుస్తక పఠనంపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చేపట్టిన మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్‌ను సూర్యాపేటలో ఆవిష్కరించారు. మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, బస్సు యాత్ర హైదరాబాదు నుంచి అమరావతి వరకు కొనసాగుతుందని, ఫిబ్రవరి 2న సూర్యాపేట ఎస్‌వి డిగ్రీ కళాశాలకు చేరుకుంటుందని తెలిపారు. పుస్తక పఠన ప్రాధాన్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శీల అవిలేను, పబ్బతి వెంకటేశ్వర్లు, రేపాక లింగయ్య, సుభాని, అమర్, కవులు జీ.వి., ఏబెల్ శశి, డా.మెంత బోయిన సైదులు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటనారాయణ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకవీడులో సీఎం కప్

## మండల స్థాయి సెలక్షన్స్ పూర్తి



**పాలకవీడు,డైనమిక్ న్యూస్** సీఎం కప్ 202526కు సంబంధించి పాలకవీడు మండల స్థాయి క్రీడల సెలక్షన్స్ శనివారం మండల కేంద్రంలో విజయవంతంగా పూర్తయ్యాయి. గ్రామ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులతో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించి, నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించిన క్రీడాకారుల జాబితాను జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారికి పంపించినట్లు ఎంపీడీఓ లక్ష్మి, ఏంఈఓ కాటయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు క్రీడాకారులను అభినందిస్తూ, క్రీడలు శారీరక దృఢతతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిట్ పేరుతో కేసీఆర్ను వేధింపులు

## బీఆర్ఎస్ ఆగ్రహం



**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** సిట్ దర్యాప్తు పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ హేయమైన చర్య అని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.శనివారం హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు నీటి వాటాలో జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ పోరాటం చేయడం లేదని, కేవలం ఎన్నికల లాభాల కోసమే జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే కేసీఆర్‌పై అక్రోషంతో ఫోన్ ట్యాపింగ్ పేరుతో విచారణకు పిలుస్తున్నారన్నారు.కేసీఆర్‌ను విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ రేపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

